

# ఆత్మీయత

అరుణాచలం

"గోపీనాథ్ ! మీరింకా సీటులోనే ఉన్నారా? అక్కడ మనవాళ్ళు వెయిట్‌చేస్తుంటారేమో ?" అంటూ లోపలికి వచ్చింది బిందూ సక్సేనా.

"కమాన్, బిందూ ! ఒన్ మినిట్" అంటూ ఫైలుమీద సంతకం చేసి సీటు లోంచి లేచాడు గోపీనాథ్

వాహిదా, మిసెస్ భగత్, బిందూ, గోపీనాథ్ కలసి లంచ్ తీసుకుంటారు. బిందు వర్కింగ్ వుమెన్స్ హాస్టల్ నుంచి లంచ్ తెచ్చుకుంటుంది. గోపీ ఆఫీస్ కాంటీన్ నుంచి తెప్పించుకుంటాడు. మిగతా వాళ్ళిద్దరు ఇళ్ళనుంచి లంచ్ తెచ్చుకుంటారు. దేశ రాజధానిలో జాతీయ సమైక్యత ధృఢంగా ఉందని చెప్పటానికి ఈ నలుగురు నిదర్శనం. ఆంధ్ర, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లకు చెందిన ఆ నలుగురు హిందీలోనే పరస్పరం మాట్లాడుకుంటారు. గోపీనాథ్ ఒక్కడే ఆ ఆఫీసులో ఉన్న తెలుగు ఆఫీసర్. అతను ఉత్తర హిందూ దేశంలో చదవటం వలన, [illegible] నుంచి ఢిల్లీలో ఉండటం వలన హిందీ బాగా మాట్లాడుతాడు. అంతేకాక [illegible]మయిన యాసతో మాట్లాడటం [illegible]

చాలామంది అతను అక్కడి వాడే ననుకుంటారు. ఇక్కడ మూడేళ్ళనుంచి అక్కడే ఉన్నా ఇతర తెలుగు వారితో పరిచయం తక్కువనే చెప్పాలి. దానికి కారణం అతను ఉండే ప్రాంతం. ఆఫీసు దగ్గర్లో ఉంటుందని రౌజు (Rouse) ఎవెన్యూలో ఒక గదిలో ఉంటున్నాడు. ఆ దగ్గర్లో తెలుగువాళ్ళు చాలా తక్కువ. దగ్గర్లోఉన్న టాగూర్ ఎపార్ట్‌మెంట్సులో నాలుగు తెలుగు కాపురాలున్నాయి. ఇహ తెలుగువాళ్లను కలవాలంటే, కెరోల్‌బాగ్ కాని, రామ కృష్ణపురం గాని పోవాలి. సెలవల్లో అక్కడికి పోయినా, అతనికి కోటి తెలుగు వాళ్లతో పరిచయం ఎక్కువగా కాలేదు. పైగా చాలా మంది తెలుగు వాళ్ళు, తమ వాళ్ళతో ఇళ్లల్లో కూడా ఇంగ్లీషులో మాట్లాడటం అతనికి నచ్చలేదు. మిగతా ఏ రాష్ట్రాల వాళ్ళయినా బస్సులో కలుసుకున్నా సరే వాళ్ల భాషలో మాట్లాడుతారు. అలా చేయని విశిష్టత, ప్రత్యేకత తెలుగువాళ్లదేనని అతను అనుకుంటూ ఉంటాడు. అతను చనువు తీసుకొని కొందరి తెలుగు వాళ్ళతో కలుద్దామని ప్రయత్నించినా, దాన్ని అవతలివాళ్ళు మరోలా అర్థం చేసుకోవటంతో ఆ ప్రయత్నం విరమించాడు. అందువల్ల అతనికి అక్కడి వాళ్ళతోనే పరిచయం ఎక్కువగా అయింది

వొహరా, మిసెస్ భగత్‌లు అతని గ్రేడే కాని సీనియర్లు. రేపోమాపో ప్రమోషన్లు రావచ్చు. బిందు కూడా గోపీ గ్రేడే కాని కొంచెం జూనియర్. మొదట్లో వొహరా, భగత్‌లతో అతనికి పరిచయ మయింది. అది స్నేహంగా మారింది. బిందూని వాళ్ళిద్దరికి గోపీయే పరిచయం చేశాడు. అప్పట్నుంచి ఆ నలుగురూ కలిసి మెలిసి తిరుగుతున్నారు. సాధారణంగా ఆఫీసులలో ఇలాంటి వాళ్ళను ఒక గ్రూప్ కింద లెఖ్ఖవేస్తారు. ఆ ఆఫీసులో కూడా వీళ్ళను అలాగే చూశారు.

"మిస్టర్ గోపీ, మీ స్టేట్ వాళ్ళతో నీకు పరిచయం ఎక్కువ ఉన్నట్టు కనిపించదు. కారణమేమిటో?" అని వొహరా ఒక రోజు లంచ్ టైములో అడిగాడు.

"ఇక్కడ మన ఆఫీసులో మావాళ్ళు ఎవరూ లేరు. పైగా నేనుండే చోటు కూడా తెలుగువాళ్లు లేరు. అందువల్ల నాకు మా వాళ్లను కలిసే అవకాశం తక్కువ" అని చెప్పాడు.

"కానీ మీ వాళ్ల చాలా విశాల దృక్పథం కలవాళ్ళు, మంచి మర్యాదస్తులు," అంది మిసెస్ భగత్.

"ఇది నిజమే" అని ఊరుకున్నాడు గోపీ. తన వాళ్ళమీద ఇతర రాష్ట్రాల వారు సదభిప్రాయం వెలిబుచ్చుతుంటే చాలా సంతోషించాడు. ఆ మంచిని తను చూడలేకపోవటం తన దురదృష్టం అను

కున్నాడు మనసులో. బిందు ఏం మాట్లాడ కుండా కూర్చొని, వాళ్ల సంభాషణ వింటున్నది. ఆమె అలా మౌనంగా కూర్చోటం మిగతా వాళ్ళకి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఆమె గలగలా ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటుంది.

బిందూ అందగత్తె అని చెప్పాలి. ఆ అందానికి తోడు చాలా ముస్తాబు చేస్తుంది. ఆకర్షణీయమయిన వేషం వేస్తుంది. చాలా మోడ్రన్‌గా ఉంటుంది. ఆమె ఎప్పుడూ ఏదో లోకాల్లో విహరి స్తుంది. ఎక్కువగా విదేశాలను గురించి, వారి ఆచరణ, అలవాట్లని గురించి మాట్లాడుతుంది. ఆమె మాటలు వింటుంటే ఆమె ఈ దేశంలో ఎలా ఉండగలుగుతున్నదా అన్న అనుమానం గోపీకి వస్తుంది.

"మీరు ఇన్ని దేశాలను గురించి అంత గొప్పగా చెప్తున్నారు. మీరు అక్కడ ఉన్నారా ఎప్పుడయినా" అని అడిగాడు అమాయకంగా గోపీ.

"కమ్యూనికేషన్ సిస్టమ్ ఇంత అభి వృద్ధి చెందిన ఈ రోజుల్లో, ఈ విష యాలు తెలియటానికి అక్కడికి వెళ్లా ల్సిన పనిలేదు" అంది అతనికి ప్రపంచ జ్ఞానం తక్కువ అన్నట్లు.

"దేశాల పరిస్థితులు తెలుసుకోవటం వేరు, అక్కడ జీవన విధానాల్ని మెచ్చు కోవటం వేరు అనుకుంటాను మీరే మంటారు మిస్టర్ వాహ్రా" అన్నాడు అతని వైపు చూస్తూ.

"విశ్లేషణలో ఏ దేశ పరిస్థితుల నయినా, పరిశీలించటానికి, అక్కడ నివసించి, అనుభవంతో వాటిని విలువ కట్టడానికి తేడా ఉంది" అన్నాడు వాహ్రా ఏమీ తేలకుండా.

"ఆ దేశాల వాళ్లు ఇక్కడ చాలా మంది ఉన్నారు. పైగా ఎప్పుడూ చాలా మంది వస్తూ పోతూ ఉంటారు. వారితో పరిచయ మయితే చాలా విషయాలు అనుభవంలోకి కూడా రావచ్చు" అంది భగత్.

ఏ సమాధానం చెప్పకుండా చిరునవ్వు నవ్వి అక్కడి నుంచి మెల్లగా లేచి వెళ్లింది బిందూ. ఈ మాటలవల్ల ఆమె నొచ్చుకుందో, లేక సంతోషంగా స్వీక రించిందో ఆ ముగ్గురికి తెలీలేదు. బిందూకూ చాలా మంది విదేశస్థులతో పరిచయం ఉన్నదని భగత్ విన్నది. ఆ విషయాలు ఆమె ముఖతః వినాలని ఆ మాట లన్నది. కాని బిందూ అంత టితో ఆ సంభాషణను త్రుంచేసేటప్ప టికి ఆమె మనస్తత్వం అంతుబట్టలేదు.

"ఏమయినా కాని బిందూ చాలా లోతైన మనిషి. ఒక పట్టాన తేలదు." అంది భగత్.

"ఏమో, ఆమెను గురించి ఏమన్నా చెప్పగల శక్తి ఉంటే గోపీకే ఉండాలి" అన్నాడు వాహ్రా గోపీవైపు చూస్తూ.

"బిందూ చాలా మరుకైనది. లోక

జ్ఞానం హెచ్చు. విదేశీ వ్యామోహం మోతాదుమించి ఉందనిపిస్తుంది నాకు. లేకపోతే చాలా సరసమయిన మనిషి" అన్నాడు తన అభిప్రాయాన్ని చెపుతూ.

"దట్స్ ఫైన్" అన్నాడు వోహరా. గోపీ ఆంతర్యాన్ని కనిపెట్టినట్లు.

"నిన్న మా కామెంట్సు మిమ్మల్ని ఇబ్బంది పెట్టాయా" అని అడిగాడు బిందూని మర్నాడు గోపీ.

"నాట్ ఎట్ ఆల్" అంది మామూలుగా.

"నన్ను ఇంకా ఘాటుగా విమర్శించే వాళ్లు చాలామంది ఉన్నారు" అంది వీళ్ల మాటలు ఒక లెక్కలోనివి కావన్నట్టు.


"మరి మీరు అలా అందరి ముందు మాట్లాడమెందుకు ?" అన్నాడు.

"బాగుంది. ఇంకొకరు విమర్శిస్తారని నా అభిప్రాయాలు వ్యక్తం చేయకుండా ఎలా ఉంటాము. ఈ విషయంలోనే మనవాళ్ళు చాలా మందితో నాకు పేచీ. నిక్కచ్చిగా కల్మషం లేకుండా, మాట్లాడటం మనవాళ్ళకు చేతకాదు. ఏ మాత్రం అవకాశం దొరికినా, ఇతర్ల తప్పులు బయటపెట్టాలన్న కుతూహలం మన వాళ్ళకున్నట్లు ప్రపంచంలో ఇంకెవ్వరికీ లేదేమో ననిపిస్తుంది" అంది కొంచెం బాధగా. ఎవరో రావటంతో ఆమె అక్కడినుంచి వెళ్ళిపోయింది.

ఢిల్లీలో ప్రతివాళ్లూ ఒక విచిత్ర ప్రకృతిగా గోచరిస్తారు గోపీకి. ప్రతివాడు ఎవరినో ఉద్ధరిస్తున్నట్లుగానే మాట్లాడుతాడు ఒక నిముషం తీరికలేనట్లు నటన. అంతా కృత్రిమ జీవితం. ఆ జీవితంతో విసుగుపుట్టింది గోపీకి. కాని భగత్, వోహరాల పరిచయం ఎడారిలో ఒయాసిస్సులాగా ఉంది. ఆత్మీయతతో మాట్లాడేవాళ్లు, స్నేహితాన్ని ఆదరించే వాళ్లు ఉన్నారన్న నమ్మకం కలిగింది వాళ్ళ సహచర్యంతో. బిందు రాకతో అది ఇంకా గట్టిపడ్డది. మనిషి ఎంత నవీనంగా కనిపించినా, విదేశీ వ్యామోహం ఉన్న మనిషిలా ఒక వ్యక్తిత్వం గోచరిస్తుంది. మానవత్వం ఉన్న మనిషిలా ప్రవర్తిస్తుంది ఎదుటివారి భావాలతో ఏకీభవించక పోయినా వాటిని మన్నించటమనేది ఆమె లోని విశేషం. తను నమ్మిన సిద్ధాంతాలను గాని, తాను చేసే పన్లనుగాని, ఇతరులు ఆచరించాలనిగాని, ఏదో రకంగా వాళ్లమీద ఇవి రుద్దాలనిగాని ఆమె ప్రయత్నించదు. ఆ విషయంలో ఆమె గోపీకి ఎంతగానో నచ్చింది.

ఆమె రాకతో అతనిలో జీవనస్పందన మొదలయింది.

"గోపీ, మేం నీకంటే పెద్దవాళ్ళం, నీ బాగోగులు చూడాలి. నీ పెళ్ళి విషయం మీ వాళ్లెవరు పట్టించుకున్నట్లు కనబడదు. ఆ రకమప్పుడు, మేమే కల్పించుకోవాల్సి వస్తుందేమో" అన్నాడు




వాహారా, ఆరోజు లంచ్ టైమ్‌లో బిందు లేకపోవటం చూసి.

“నిజమే గోపీ! చాలాసార్లు ఈ విషయం గురించి మాట్లాడుదామనుకున్నా కాని బిందు ఉన్నప్పుడు మాట్లాడితే బాగుండదని ఊరుకున్నా” అన్నది వాహారాకు మద్దతుగా భగత్.

“నా పెళ్ళి విషయం మావాళ్లు పట్టించుకోరన్నది నిజం సార్. అయితే అది వాళ్ల తప్పుకూడా కాదు. వాళ్లంతా తలో చోట, దేశంకాని దేశంలో ఉన్నారు. అందరికంటె చిన్నవాడ్ని నేను. నాపెళ్ళి కాకుండానే మా అమ్మా నాన్నా పోయారు. ఇహ నేనే ఈ విషయాలన్నీ చూసుకోవాలి” అని తన సంగతి వివరంగా చెప్పాడు వాళ్లకి.

“అయితే నీ అభిప్రాయం ఏమిటి. మీ దేశస్థులనే చేసుకుంటావా, ఇక ఎవరయినా ఫరవాలేదా?” అని ఆ విషయాన్ని పొడిగించాడు వాహారా.

“నాకు ప్రేమ, ఆత్మీయతను పంచి ఇచ్చే వారిని చేసుకుంటాను. వారు ఏ ప్రాంతంవారైనా ఫరవాలేదు” అన్నాడు క్లుప్తంగా.

“ఈ విషయంలో నువు మరీ ఫార్వర్డుగా ఉన్నావు' అంది భగత్ మెచ్చుకుంటూ బిందు రావటంతో ఆ సంభాషణ అక్కడితో ఆగిపోయింది

“గోపీగారూ! ఈ వాచి ఎలా ఉంది” అని ఒక వాచి అతనికి అందించింది.

“ఫెంటాస్టిక్” అన్నాడు మెచ్చుకుంటూ.

"ఈ వాచీ మీరు కొన్నారా" అని అడిగాడు వెంటనే.

"కొనలేదు. అమ్మటానికి తెచ్చాను," అంది.

"అమ్మట మెందుకు, మీ రుంచుకో వచ్చుగా." అన్నాడు అర్థంకానట్లు గోపి.

"ఇది నాది కాదు. ఒక ఫారిన్ ఫ్రెండుది డబ్బు అవసరమయి అమ్మి పెట్టమని అడిగారు," అని సమాధానం చెప్పింది.

"నా కున్నది ఫారిన్ వాచే. ఇప్పట్లో మార్చదలచలేదు." అన్నాడు తనకు అక్కర్లేదన్నట్లు.

"O.K. ఇంకెవరికన్నా కావాలెమో కనుక్కుంటా" నని లిందు బయటికి వెళ్లింది 'ఏమిట ఈ అమ్మాయి' అన్నట్లు వాళ్లిద్దరూ, భగత్ ఆమె వెళ్లిన వైపే చూస్తున్నారు.

"అనవసరపు గొడవల్లో తలదూర్చటం బాగాలేదు." అన్నాడు గోపి ఆమె చర్య నచ్చనట్లు.

"ఆ సంగతి ఆమెతో చెప్పి చూడు" అంది భగత్. లంచ్ టైం అయిపోవటంతో ఎవరి సీట్లకు వాళ్లు వెళ్లారు

పెళ్ళి విషయం, స్నేహితులు గుర్తు చేసినప్పుడు మధ్య మధ్య ఆలోచించే గోపి దానికో రూపు రాకముందే ఆ ఆలోచనలు ఎగిరిపోయేవి. మళ్లీ ఆఫీసు, స్నేహితులతో కాలక్షేపం. ఆ విషయాలు మరుగున పడేవి ఇవాళ హాహరా ఆ ప్రసక్తి తేవటంతో మళ్లీ ఆ ఆలోచనలు ప్రారంభమయ్యాయి. పరిస్థితుల ప్రభావంవల్ల తన పెళ్లి తానే నిర్ణయించుకోవాల్సివచ్చింది అతను అందుకు సంతృప్తి చెందాడు ఈ స్వేచ్ఛకోసం చాలామంది మన దేశంలో అనేక ఇబ్బందులకు గురికావటం, అయినవాళ్ళతో ఘర్షణపడటం, చాలా మామూలని అతనికి అనిపించింది. అలాంటి అవాంఛనీయమయిన సంఘటనలను ఎదుర్కొనవలసిన అవసరం లేకుండా తనకి స్వతంత్ర్యం లభించటం అదృష్టంగా భావించాడు. అయితే ఇంత వరకు తనలో ఆ భావాన్ని కలుగజేసిన యువతులు తారసపడలేదు. ఏదో లాంచనప్రాయమయిన పరిచయాలు. అవయినా ఉద్యోగరీత్యా ఏర్పడ్డాయి. ఎవరి సమస్యలతో వాళ్ళు సతమతమవుతూ వృత్తిలో పైకిపోవటం ఎలా అన్న ఆలోచనలతో తలమునకలయిన వారినే తను చూచాడు. వాళ్ళు పెళ్ళిని గురించి బాధపడలేదు. అంత సన్నిహితత్వం కూడా ఎవరితోనూ కలగలేదు. కాని లిందూతో పరిచయమయిన తరువాత, అతని ఆలోచనకూడా మారింది. చాలా మంది దృష్టిలో ఆమె గర్విష్ఠి, స్వార్థపరురాలు, వ్యామోహితురాలు కాని అతనికి అలా అనిపించలేదు. ఇవన్నీ ప్రతివ్యక్తికి కొద్దో, గొప్పో

ఉంటాయి. వారి వారి పరిస్థితులు, అంతస్థు, హోదాను బట్టి వాటి స్థాయి మారుతుంది. కాని వీటన్నిటి వెనకాల మానవత, మనస్సు ఉండాలని అతని కోరిక. ఆ రకమయిన ప్రవృత్తి బిందులో అతనికి కనిపించింది. ఆమెది చాలా ఫాస్ట్ లైఫ్ అని అతనికి తెలుసు. ఒక విధంగా అతను అలాంటి జీవితానికే అలవాటుపడ్డాడు. తనకు అందులో వింత ఏమీ కనిపించలేదు. కాని బిందుతో అతని పరిచయం అంతా ఒక విధంగా తక్కువే. రోజూ ఆఫీసులో కలవటం, మాట్లాడుకోవటం, కలిసి లంచ్ తీసుకోవటం తప్ప- విడిగా వాళ్లు కలిసింది తక్కువ. అందువలన ఆమెను పూర్తిగా అంచనా కట్టలేకపోయాడు. అయితే ఈ దృష్టితో ఆమెను పరీక్షిస్తే ఫలితాలు ఎలా ఉంటాయో చూడాలని ఉత్సాహం కలిగింది. దీనివలన ఇంతవరకు తను ఆమెను గురించి ఏర్పరచుకున్న అభిప్రాయాలు సరియయినవో కావో కూడా తెలుస్తాయి.

"ఇవాళ మీరు ఫ్రీయేనా, లేక ఏమన్నా ఎంగేజిమెంట్స్ ఉన్నాయా" అని అడిగింది బిందూ, ఆఫీసుకు వస్తూనే గోపీని.

"ఈరోజు ఏ ప్రోగ్రాము లేదు. ఎందుకలా అడిగారు ఆఫీసుకు రాగానే" అన్నాడు గోపీ.

"ఈవేళ సాయంత్రం సినిమాకు పోదాం" అంది.

"O K." అన్నాడతను.

సాయంత్రం ఆఫీసు కాగానే, కెన్నాట్ ప్లేస్‌దాకా నడిచివెళ్ళి- కాఫీ హౌస్‌లో కాఫీ తాగి, పిక్చరుకి వెళ్లారు. తనకంటె ఎక్కువ మందితో ఆమెకు పరిచయమున్నదన్న సంగతి మొదటి రోజే తెలిసింది. ఇన్ని రకాల వాళ్లతో ఆమెకు ఎలా పరిచయమున్నదో అతనికి అంతుబట్టలేదు. సినిమా అయ్యాకే పెద్ద రెస్టారెంట్‌కి భోంచేయటానికి వెళ్లారు. అక్కడ ఆమె ఎవరెవరితో తనకు పరిచయమున్నవాళ్ల జాబితా చెప్పేటప్పటికి గోపికి [illegible]ంది. ఆమె కోతలు కోస్తున్నదేమో అనుకున్నాడు. నాగరిక సమాజంలో ప్రముఖ వ్యక్తులు 'నాకు తెలుసు' అని చెప్పుకోవటం ఒక స్టేటస్. ఎప్పుడో ఒకసారి వాళ్లతో మాట్లాడినా వాళ్ళందరూ తనకు సన్నిహితులయినట్లు మాట్లాడటం ఒక ఫాషన్. ఆమె కూడా అలాగే అనుకున్నాడు. కాని ఆ హోటలుకి వచ్చిన కొందరు ప్రముఖుల్ని తనూ పూర్వం చూశాడు. వాళ్లందరూ ఆమెతో మాట్లాడటం, అది చూస్తే ఆమెకు నిజంగా చాలామంది తెలిసినట్లే ఉన్నారనుకున్నాడు గోపి.

"బిందూ! నీకిందరితో ఇంత పరిచయం ఎలా ఏర్పరచుకోగలిగావు?"

అన్నాడు తనకు తెలిసినవాళ్ళు ఆమెకు ఎలా తెలుసో అన్నట్టు.

"అనేక సంస్థల్లో వీళ్ళు తారసపడుతూ ఉంటారు. వీళ్ళలో చాలామంది నాతో పరిచయం ఏర్పరచుకోటానికి ఉవ్విళ్లూరుతూ ఉంటారు. అది కనిపెట్టి నేను ఒక ఆట ఆడిస్తాను. దాంతో చిత్తయిపోతారు. చూశావుగా! నన్ను అంత దూరంనుంచి చూచి ఎలా పరుగెత్తుకొచ్చారో," అంది స్వాతిశయంతో.

"ఏదో యథాలాపంగా వీళ్ళంతా నీతో చనువుగా ఉండటానికి ప్రయత్నిస్తున్నారంటావా?" అన్నాడు తన అనుమానాన్ని వ్యక్తంచేస్తూ.

"ఏ కొంతా లేకుండా. నన్ను ఆరాధిస్తున్నారని అనుకొనే అంత అవివేకిని కాను. వాళ్ళను అలా ఊరించటంలో ఒక థ్రిల్ వుంది" అన్నది ముసిముసిగా నవ్వుతూ.

ఆ తర్వాత గోపీ మాటలు దొరకనట్లు చూస్తున్నాడు. ఇంకా ఏమన్నా అంటే నొచ్చుకుంటుందేమోనని, ఆ సంభాషణ మెనూవైపుకు మార్చాడు. మెను చూసి ఎవరి కిష్టమయినవి వాళ్ళు ఆర్డరిచ్చారు.

"ఢిల్లీలో జీవితం విసుగనిపిస్తున్నది," అన్నాడు.

"బహుశా ఒంటరి జీవితం విసుగనిపిస్తున్నదేమో" అన్నది బిందు.

"నా సర్కిల్ గురించి నీకు తెలుసు గదా! నేను ఒంటరిగా ఎక్కువసేపు గడపను మరి రొటీన్‌కి కట్టుబడేవాణ్ని కాదు. అయినా ఏదో వెలితి. ఏదో అసంతృప్తి మరీ ఈమధ్య అలాంటి భావాలు ఎక్కువ అవుతున్నాయి," అన్నాడు.

"ఏమో బాబు. నాకు అలా అనిపించటంలేదు. అసలు అలాంటి ఆలోచనలు రావటానికి కూడా వీలు కల్పించను," అంది.

ఆమె భావమేమిటో అర్థంకాక ఆమె మొహంలోకి చూశాడు. ఇంతలో భోజనం తీసుకొచ్చాడు బేరర్. వాళ్లు భోంచేసి బయలుదేరారు.

బిందూ హాస్టలుకి వెళ్ళింది. దోవ పొడుగునా గోపీ ఆలోచిస్తున్నాడు. ఇవాల్టి అనుభవం అతణ్ణి బాగా ఉత్తేజపరిచింది. బిందూ విషయంలో తన అభిప్రాయాలకు రూపంవస్తున్నట్లనిపించింది అతనికి. ఆమె జీవించే తీరు, మరీ ఎక్కువ స్వేచ్ఛను కోరే ఆమె తత్వం చాలామందికి నచ్చదు. ఆమెమీద ఎన్నో అపవాదులు ఉన్నాయని అతనికి తెలుసు. కొన్ని తను కూడా విన్నాడు. కాని వాటిని అంత పట్టించుకోలేదు అతను కాని ఆమె అంతర్యం ఏమిటో అతనికి అంతుపట్టలేదు. మహా నగరాల లోని వేగమయిన జీవితానికి ఆమె ప్రతీకగా కనిపించింది. ఆ జీవితం గురించి అతనికి తెలుసు. తనూ కొంచెం

ఫాశ్వ్యర్థుగా ఉంటానని తన నమ్మకం. కాని ఆ అమ్మాయి ముందు తను చాలా సాదాగా ఉన్నట్లు అనిపించింది. నవ నాగరికత ఝంఝూమారుతంలో కొట్టుకు పోతున్న ఆమెకు, తన జీవితాన్ని గురించి ఆలోచించే విలకడ దొరకదా? అని అనుమానం వచ్చింది. రూముకి చేరడంతో ఈ ఆలోచనలన్నీ ఆగిపోయాయి.


మర్నాడు ఆఫీసులో, రాత్రి తన అనుభవాలు, ఆలోచనలను గురించి వాహరా, భగత్‌లకు చెప్పాడు. అయితే వాళ్ళిద్దరూ ఈ సంగతులు విని ఆశ్చర్యాన్ని ఎందుకు ప్రకటించారో గోపికి అర్థంకాలేదు.

"గోపీ! ఆమెమీద నీకు అలాంటి అభిప్రాయం కలుగుతుందని నేను అనుకోలేదు", అన్నాడు వాహరా. అదే భావాన్ని భగత్ కూడా వ్యక్తం చేసింది.

"ఆమెను గురించి మంచిగా ఆలోచించటానికి కూడా వీలు లేనన్ని లోపాలు ఆమెలో ఉన్నాయంటారా?" అన్నాడు డైరెక్టుగా.

"ఆమెకు మన వ్యవస్థ, పద్ధతులు, ఆచారవ్యవహారాలమీద నమ్మకం ఉన్నట్లు కనిపించదు. మరీ విశృంఖలతకు అలవాటు పడితే, ఏ రకమయిన కట్టుబాట్లను అర్థంచేసుకోలేరు, హర్షించలేరు" అన్నాడు వాహరా గంభీరంగా.

"అబ్బాయి, నువ్వు వ్యక్తుల ప్రవృ







త్తిని గురించి పరిశోధన చేయవలసి ఉంటే అమెది చక్కటి కేసు అలా కాక నీ మనస్సు ఆమెమీద లగ్నమయితే ఇబ్బందే సుమా," అంది భగత్

"మీరందరూ, ఆమెను చాలా తక్కువగా అంచన వేసినట్టున్నారు కానీ అంత విపరీత ప్రకృతి ఆమెకు ఉన్నట్లు నాకు అనిపించటంలేదు ఆమెకు జరిగిన అనుభవాల దృష్ట్యా ఆమె అలాంటి భావాలు ఏర్పరచుకొని ఉండొచ్చు లేక పోతే తనకు ఏం కావాలో తెలియక అలా తయారయి ఉండొచ్చు. అంతేకాని, ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి, తన పరిసరాలను ఏవగించుకుంటూ ఆమె ఉన్నదంటె నేను నమ్మను" అన్నాడు సాలోచనగా.

"ఇంత సానుభూతితో ఆమెను గురించి ఆలోచిస్తుంటే, నీ మనసు ఎటు పోతుందో ఊహించటం అంత పెద్ద కష్టం కాదు. ఇదివరకు ఇంత విపులంగా ఆమెను గురించి నేనూ ఆలోచించలేదు నీ మనస్సు ఎలా చెపితే అలా చేయి" అంది ఇంకా ఏం మాట్లాడినా అర్థరహిత మవుతుందని భగత్

ఇదంతా విన్న వాహహా ఏదో ఆలోచనలో పడ్డాడు గోపీ, బిందూని గురించి ఇంత శ్రద్ధ చూపటం, ఆమె మీద మరులు కొన్నట్లు అనిపించటం అంతా గమ్మత్తుగా ఉంది కాని ఆ అమ్మాయికి ఇలాంటి ఆలోచనలు ఉంటాయా?' ఏమో. మామూలుగా ఆమెను చూస్తే అలా అనిపించదు కాని ఆమె మనోభావాలు తనకు తెలీదు కదా.

"మరీ పెద్దవాళ్ళయి ఈ వివాహాలు తమంతట తాము చేసుకోవటంతో ఎన్ని సమస్య లున్నాయి" అనిపించింది వాహహాకు, చిన్నప్పుడు తమ పెళ్ళిళ్ళు జరిగిన తీరు గుర్తుకొచ్చి

గోపీకి బిందూ ధ్యాస ఎక్కువ అయింది ఇంతవరకు ఏ స్త్రీని గురించి ఇంత ఎక్కువగా తను ఆలోచించలేదు. తనకు నచ్చిన స్త్రీ విషయంలో అనేక అవరోధాలు ఉన్నాయి తోటివారు వేలెత్తి చూపే పరిస్థితి ఏర్పడ్డది. అయితే ఆమె చదువుకుంది హోదా గల ఉద్యోగంలో ఉంది. అయినా తనకు నచ్చిన విధంగా ఆమె బ్రతుకు తుంటె, అది అందరికీ తప్పుగా తోస్తున్నది తనకి వివాహం కాలేదు. ఆ స్థాయిలో లేకపోయినా తనకు ఆమె లాగానే కొంత విచ్చలవిడితనం లేక పోలేదు. బహుశాః తను మగవాడు కనుక ఈ విషయాలకు ప్రాధాన్యత ఇవ్వటం లేదా? అయితే పెద్దగా చదువుకొని, ఇతరులకు సలహాలు ఇచ్చే స్థితిలో ఉన్నా, తనచుట్టూ ఉన్న నాగరికులు స్త్రీ విషయంలో "ఇంత సంకుచితంగా ఆలోచిస్తారా?" ఈ అనుమానం రాగానే, మానసిక పరిపక్వతకు, చదువుకి, ఉద్యోగానికి సంబంధం లేదనిపించింది

గోపికి. వీళ్ళందరూ నవీన భావాలను చిలుకపలుకులవలె వల్లిస్తున్నారు తప్ప, వాటిమీద విశ్వాసం ఉన్నట్లు తోచలేదు. ఇంత ద్వైదీభూతంగా జీవిస్తున్నారా, ఈ సమాజంలో పెద్దలన బడేవాళ్ళు అన్న సందేహం కలిగింది అతనికి

"బిందూ, మొన్నటినుంచి కనిపించటం లేదు–" అన్నాడు.

"సారీ గోపీ, చాలా బిజీగా ఉన్నాను. లంచ్ టైంలో బయటకి పోవాల్సి వచ్చింది సాయంత్రం కూడా త్వరగా వెళ్లాను," అంది.

ఈ ప్రశ్న బిందుకు కొత్తగా ఉంది. ఇంతవరకు ఆమె ఎన్నిరోజులు సెలవు పెట్టినా, లేక ఆఫీసులో ఉండి కనిపించక పోయినా, ఎందుకు కనిపించలేదు. సెలవు ఎందుకు పెట్టావు అని ఎవరు ప్రశ్నించ లేదు ఆఫీసులో చాలా మంది తనను తప్పించుకు తిరగటానికి ప్రయత్నం చేస్తారు ఆమెతో ఎక్కువసేపు మాట్లాడితే ఏం ప్రమాదం ముంచుకొస్తుందో అన్న భయంతో వ్యవహరించటం ఆమె గమనించకపోలేదు.

"నా ముంపెద్దలను గురించి అడిగినందుకు చాలా థాంక్స్ గోపీ" అంది మెచ్చుకోలుగా.

"ఇందులో అంత మెచ్చుకోవలసిన విషయం ఏముంది ఒక సహోద్యోగిగా ఈ మాత్రం విషయాలు వాకబు చేయటం కనీస మర్యాద అని నేను అనుకుంటాను" అన్నాడు గోపి

"కానీ, నా విషయంలో ఇదొక అసాధారణ విషయం. ఇలా అడిగింది ఇంత వరకు మీరు ఒక్కరే అంటె ఆశ్చర్యపో రనుకుంటా," అంది.

"రి యల్లీ–ఇట్ ఈజ్ టూ మచ్" అంది బాధగా

"ఇవ్వాళ నేను సినిమాకు తీసికెళతాను, వస్తారా" అన్నాడు కొంచెంసేపు ఆగి.

"ఇవ్వాళ వేరే ఎంగేజ్‌మెంట్ ఉంది. మీరు ఏమీ అనుకోకపోతే రేపు వెళదాం" అంది.

'ఓ. కె' అన్నాడు ఒప్పుకున్నట్టు.

ఆ సాయంత్రం గోపీకి ఏమి తోచ లేదు అతని ఫ్రెండ్సు కూడ ఎవరూ రాలేదు. మరీ విసుగుపుట్టేటప్పటికి "అలాస్కా" హోటల్‌కి వెళ్లాడు ఆ హోటలులో బసచేసేవాళ్లకి, సభ్యులకీ, హోదాగల బయటవాళ్ళకి అక్కడ డ్రింక్స్ సప్లయిచేస్తారు

మధ్య మధ్య అతను అక్కడికి వెళ్ళి వచ్చేవాడు ఏ బ్రాండీ తీసుకుంటాడో అక్కడి బేరర్స్‌కి తెలుసు. ఒక్కడూ డ్రింక్ చేస్తూ కూర్చున్నాడు మెల్లగా భోజనం తెప్పించుకొని తినసాగాడు. ఇంతలో చాలామంది విదేశస్థులు, కొద్దిమంది మన వాళ్లు, ఆడా మగా కలిసి అక్కడకు వచ్చారు. వాళ్లు సెటిల్ అయిన తరువాత ఒకటూ రెండూ పేటప్పటికి తనకు తెలిసిన

ముహం కనిపించింది. అవునో, కాదో పరీక్షగా చూసి నిర్ధారణ అయిన తరువాత అటూ చూడటం మానేశాడు భోజనం కాగానే తన దోవన తాను వెళ్లాడు.

"బిందూ, రాత్రి మిమల్ని హోటలులో చూశాను. నన్ను మీరు చూసినట్లులేదు" అని అడిగాడు.

"నిజంగా నేను చూడలేదు మీరు నన్ను చూసినప్పుడు ఎందుకు పలకరించ లేదు" అంది మూతి ముడుచుకొని

"మీరు వాళ్ళ కంపెనీలో ఉన్నప్పుడు డిస్టర్బ్ చేయటం సభ్యతకాదనిపి లకరించ లేదు" అన్నాడు.

"బలేవారు వాళ్లు అలాంటి ఫార్మాలిటీస్ పెట్టుకోరు. వాళ్ల కంపెనీ మీకు నచ్చుతుందో లేదో అని మిమల్ని పిలవ లేదు ఏమీ అనుకోరుకదా." అంది నొచ్చుకుంటున్నట్లు

బిందు నొచ్చుకుంటూ మాట్లాడం ఆరోజే గోపీ విన్నాడు లసలు ఆమె అలా ఆ సంగతిని వివరిస్తుందని అతననుకోలేదు. పైగా ఆమె కష్టపడినట్లు మాట్లాడటం గోపీని కదిలించివేసింది.

"మీకు వాళ్ళు బాగా తెలుసా" అని అడిగాడు.

"చాలా యాదృచ్ఛికంగా కలిసాం. దాన్ని పరిచయం అంటానికి వీలులేదు" అంది.

"పరిచయం లేకుండా అలాంటి పార్టీలలో మీలాంటివాళ్ళు పాల్గోటం వింతగా ఉంది" అన్నాడు.

"నాకు అదో అలవాటు అయింది. పెద్ద పరిచయం ఉంటే కాని అలాంటి కంపెనీలో తిరగకూడదన్న నియమం ఏర్పరచుకోలేదు" అంది యథాలాపంగా.

"అసలు అలాంటి చోటికి మీరు ఎందుకు వెళుతున్నారు" అన్నాడు డైరెక్టుగా

"ఆ విషయం నేను ఆలోచించలేదు. బహుశః విసుగును, స్తబ్దతను పారద్రోలటానికేమో' అంది అస్పష్టమయిన భావాలను వ్యక్తంచేస్తూ

"బహుశః పలాయనం కోసమేమో" అన్నాడు.

"నేను ఎస్కేపిస్టును ఎందుకవుతాను అంది అర్థంకానట్టు.

"మీరు మాత్రం అందరిలాంటి మనుషులు కారా? కొంచెం ఆత్మవిమర్శ చేసుకుంటేమీకే తెలుస్తుందనుకుంటాను" అన్నాడు నెమ్మదిగా.

"అది సరేకాని, ఇవ్వాళ సినిమాకు తీసుకెళతానన్నారు. మరచిపోయారా." అని అడిగింది.

"మరచిపోలేదు, వెళదాం" అన్నాడు.

సినిమాకు వెళ్లారు తరువాత రెస్టారెంటులో భోంచేశారు. సంఘాన్ని గురించి, కట్టుబాట్ల ఆధారాల గురించి చాలా చర్చలు చేశారు, దోవపొడుగునా.

"నైసర్గిక పరిస్థితిపబట్టి, ఆర్థిక పరిస్థితులను బట్టి కాలానుగుణ్యంగా జరిగిన మార్పులను బట్టి సాంఘిక విలువలు

మారుతూ ఉంటాయి. ఏమంటారు ?" అన్నాడు గోపి

"సోషియాలజీ మనకు ఆ సంగతే చెబుతుంది" అన్నది ఆ విషయం తనకు తెలుసున్నట్లు.

"కాని ఏసంఘంలో వారికి ఆ సంఘం విలువలు శిరోధార్యం అని కూడా సాంఘిక శాస్త్రం చేపుతుందంటాను" అన్నాడు

బహుశ ఆ విలువలను నేను మన్నించటంలేదని మీ అభిప్రాయ మనుకుంటాను". అంది అతని ఆలోచనలు పసికట్టినట్లు.

"నేను ఎక్కువగా చనువు తీసుకుంటానేమో" అన్నాడు అనుమానంగా.

"నేను అలా అనుకోటంలేదు. పైగా నాలో ఆత్మవిమర్శన ప్రారంభం కావటానికి దోహదం చేశారు ఒక విషయం నేను స్పష్టం చేయదలుచుకున్నాను. నేను విచ్చలవిడితనమంటే ఇష్టపడి అలా ప్రవర్తించటం లేదు గతిలేక, వేరే కాలక్షేపంలేక, ఆత్మీయతతో మాట్లాడే వాళ్లు లేక అలా తయారయ్యాను అయితే చాలామంది నన్ను రెచ్చగొట్టి, దూరంగా వుంచి ఇంకా అవైపుకే నేను వెళ్లేటట్లు చేశారు ధానిని అధిగమించటం నాచేత కాలేదు" అంది చాలా గంభీరంగా. అప్పటికే చాలా పొద్దుపోయేటప్పటికి ఎవర్తోవన వాళ్లు వెళ్లారు

ఆమెలో కలిగిన సంచలనానికి గోపి చాలా సంతోషించాడు. తన అంచనా చాలా కరెక్ట్ అనిపించింది. ఆమెను అర్థంచేసుకోటానికి ప్రయత్నించకుండా ఆమె దుడుకుతనాన్ని ఆధారంచేసుకొని ఆమెను తప్పుమార్గాలు పట్టించారు. ఆమెకు తారసపడినవాళ్లలో ఒక్కరయినా సానుభూతితో మాట్లాడి, అనునయంగా ఆమెతో ప్రవర్తిస్తే ఆమె ఇలా తయారయ్యేదికాదు అన్న తన ఊహ బలపడ్డది. ఆమెలో కల్గిన ఈ భావసంఘర్షణ, ఆమెలో పరివర్తన తీసుకురావాలి. దానికోసం ఏంచేయాలా అని ఆలోచిస్తూ పడుకున్నాడు. అర్ధరాత్రి నిద్రలోకి జారాడు

"గోపీగారు — నేనంటే ఎందుకు మీరంత శ్రద్ధ చూపిస్తున్నారు," అని అడిగింది మర్నాడు ఆఫీసులో.

"తోటి మనిషిగా ఆమాత్రం శ్రద్ధ చూపకూడదా" అని ఎదురు ప్రశ్న వేశాడు.

"కాని మీరు శ్రద్ధచూపాల్సినవారు ఇంకా చాలామంది ఉన్నారు. అలాంటప్పుడు నామీదే ఎందుకో అంత శ్రద్ధ" అన్నది

"మీరు అర్థంచేసుకోలేదు" అన్నాడు గడుసుగా.

"పూర్తిగా అర్థంకాలేదు. అదీకాక నాలాంటి దానిమీద మీరు చూపించే అపేక్ష, అనురాగాలు వ్యర్థమయి పోవచ్చు. బహుశా అలాంటి వాటికి

నాకు అర్హత లేకపోవచ్చు." అంది మొహం అదోలా పెట్టి.

"మీరు పెద్ద చదువులు చదివారని, మంచి ఉద్యోగం చేస్తున్నారని, నాగరికత తెలిసినవారని మరిచిపోయి, ఒక మనిషిగా నిలబడి అంతర్ముఖులై చూసుకుంటే అభిమానాలు చూపించటానికి, మమతలు పంచటానికి మీకంటే యోగ్యమయినవారు ఇంకొకరు లేకపోవచ్చు" అన్నాడు నిశ్చయంగా.

ఈ మాటతో ఆమె అబ్బురపడింది. ఆయన విశ్వాసం ఆమెకు అర్థంకాలేదు. ఇన్నాళ్లు తనకు దొరకకుండా పోయిందేదో అతనిద్వారా లభిస్తుందనిపించింది. కాని స్థిరంగా, నిలకడగా అది ఇంకా మనస్సులో నాటుకోలేదు. ఊరికే లీలగా మెదలసాగింది.

"అందరిలాగ మీరుకూడా నా బలహీనతను రెచ్చగొడతా రనుకున్నాను కాని, దానికి భిన్నంగా జీవితపు లోతులను మథించనవారిలా, మానవత్వం మనసులో నింపుకొన్న మనిషిలాగా నన్ను అర్థం చేసుకోటానికి ప్రయత్నిస్తా రనుకోలేదు నాకు తెలీకుండానే ఏదో మార్పు నాలో కలుగుతున్నది. అదేమన్నా జరిగితే ఆ ఘనత మీదే" అన్నది

"భలేవారే, ఆ ఘనత నాదికాదు. వాత్సల్యానిది. మీ హృదయ లాలిత్యానిది" అన్నాడు.

"ఏమో మీరు మాటలతోనే గారడీ చేస్తున్నారు" అంది సిగ్గుపడుతూ.

ఆమె సిగ్గుపడటం చూసి మురిసిపోయాడు గోపి. తను అనుకున్న మార్పు ఆమెలో వచ్చినట్లు అతనికి నమ్మకం కలిగింది. ఇహ ఆమె గత ప్రవర్తనవల్ల ఎంత హేయమయిన పరిస్థితులలో పడ్డదో తను నిరూపించవలసిన అవసరం లేకుండానే ఆమె తెలుసుకుంది అది ఆమె సంస్కారానికి నిదర్శనం అనుకున్నాడు.

"మీ రనుకున్నట్లు ఇందులో గారడీ లేదు, పాడులేదు. నాగరికత పేరుతో మనం వేసుకున్న ముసుగును తొలగించి, ఆ వెనుక ఉన్న మనసు మాట్లాడినప్పుడు, ఆ మాటలను అర్థంచేసుకొని, ఒక రూపమిస్తే ఎవరికయినా ఆ ఆత్మీయతే సాక్షాత్కరిస్తుంది" అన్నాడు.

"ఎక్కడ నిలకడ లేకుండా తిరిగే నన్ను ఆత్మీయతతో కట్టివేశారు దీనికి శిక్ష అనుభవిస్తారు మీరు" అంది ముద్దుగా.

"ఆ శిక్షకోసమేగా ఇంత శ్రమ పడ్డది" అన్నాడు కొంటెగా.

అనురాగంతో కరిగిపోయిన ఆమె హృదయం, మమతతో పెనవేసుకుపోయిన అతని డెందమూ ఒకటి అయినాయి.

---